**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.23-08-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/199 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల విద్యాధరపురం నందలి మినీ స్టేడియం నిర్మాణము చేయు విషయములో జిల్లా కలెక్టరు & ఛైర్మన్ మరియు జిల్లా స్పోర్ట్సు అధారిటీ, కృష్ణా వారి నెంబరు: SAK/1152/2012, తేది: 14-03-2013న గల రేఖ నందు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ఇందిరమ్మ బాట కార్యక్రమములో భాగముగా అనుమతి ఇచ్చిన విషయమును సి.యం. పేషీ నెం.D.S.A.K./1152/2012, తేది: 14-03-2013 తెలియపరచుచూ సదరు స్టేడియం నిర్మాణమునకు సంబంధించి సమగ్ర నివేదిక అందజేయవలసినదిగా కోరియున్నారు.

ఈ విషయమై లేబరు డిపార్టుమెంటు వారికి చెందిన సర్వే నెంబరు-28, విద్యాధరపురంలో గల ఎ.10.80 స్థలమును మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగము వారికి స్టేడియం నిర్మాణము చేయు విషయమై జి.ఓ.యం.యస్. నెం.114, తేది: 22-02-2013 నందు బదలాయించుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కానీ విజయవాడ అర్బన్ తహాశిల్దార్ వారి లేఖ ఆర్.సి.బి.1426/2013, తేది: 8-06-2013 నందు లేబరు డిపార్టుమెంట్‌కు చెందిన స్థలము సర్వే నెం.21, 22/2, 22/3, 22/4, 27/1, 28/1, 28/2 మరియు 28/3 విద్యాధరపురములో నందలి ఎ.7.91 గా మాత్రమేనని తెలియచేసియున్నారు.

సర్వే నెం.21, 22/2, 22/3, 22/4, 27/1, 28/1, 28/2 మరియు 28/3 విద్యాధరపురము నందలి ఎ. 7.91 స్థలమును స్టేడియం నిర్మాణము చేయుటకుగాను స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) వారికి బదిలీ చేయుటకు నగరపాలక సంస్థకు ఎటువంటి అభ్యంతరములు లేవనియూ, పై విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను కార్పోరేషన్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-12026/91)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర  ప రి పా ల నా  శా ఖ**

శ్రీ టి. రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానము - పంపుట - గురించి.

-:-

ది.23-08-2013 న జరిగిన కౌన్సిల్ తీర్మానము ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

## ది.23-08-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/199 - ఆఫీసు వారి సూచన ఆమోదించటమైనది.

సం./- టి. రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా.బుద్ధ ప్రకాష్ యం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.